
Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 74 హైదరాబాద్ శనివారం 04 - 11 - 2023 పేజీలు : 06 వెల : 04






## తుది అంకానికి చేరిన రాజశ్యామల యాగం

కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన రాజశ్యామల యాగం



## అమిత్ షాతో భేటీ కానున్న జూనియర్ ఎన్టీఆర్?

- మునుగోడు ఎన్నికల సమయంలో భేటీ అయిన అమిత్ షా, తారక్
- ఎన్నికల నేపథ్యంలో ఈ భేటీపై ఆసక్తి
- చంద్రబాబు అరెస్ట్ పై ఇంతవరకు స్పందించని జూనియర్ ఎన్టీఆర్

వివరాలు సినిమాలో..



## అసదుద్దీన్ బీఆర్ఎస్ పార్టీని నడుపుతున్నాడు

### కిషన్ రెడ్డి

తెలంగాణ వీణ ,కామారెడ్డి : మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ బీఆర్ఎస్ పార్టీని నడుపుతున్నారని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కామారెడ్డి జిల్లాలో ఎన్నికల శంఖరావం పూరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...''అవినీతికి, కుటుంబ పాలనకి వ్యతిరేకంగా జరుగుతున్న యజ్ఞంలో ప్రతి ఒక్కరూ సైనికులుగా పాల్గొనాలి. పదేళ్ల కాలంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక్క సెలవు కూడా పెట్టకుండా ప్రజల కోసం పని చేశాడు. పదేళ్ల కాలంలో

మిగతా 2లో..

## ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం



### కీలక నిర్ణయాలు ఇవే

తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : సీఎం జగన్ అధ్యక్షతన సుదీర్ఘ సమయం పాటు జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ముగిసింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ మంత్రివర్గ భేటీ 4 గంటలకు పైగా సాగింది. ఏపీ సచివాలయం మొదటి బ్లాక్ లో ఈ సమావేశం జరిగింది. ఈ క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా ఏపీలో సమగ్ర కులగణనపై ఈ సమావేశంలో చర్చించారు. కులగణన చేపట్టేందుకు సీఎం సహా మంత్రులందరూ సానుకూలంగా స్పందించారు. నవంబరు 15 నుంచి రాష్ట్రంలో కులగణన చేపట్టాలని నిర్ణయించారు. అంతేకాదు, టెన్నిస్ ఆటగాడు సాకేత్ మైనేనికి గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలన్న ప్రతిపాదనకు ఆమోదం లభించింది.క్యాబినెట్ భేటీలో ఇంకా ఏ నిర్ణయాలు తీసుకున్నారంటే ఏపీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ. ప్రతి జర్నలిస్టుకు 3 సెంట్ల స్థలం. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఆర్డర్ డ్రాఫ్ట్-2023కు ఆమోదం జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమోదం. నవంబరు 15 నుంచి డిసెంబరు 15 వరకు ఆరోగ్యశ్రీపై అవగాహన కార్యక్రమంఆర్ అండ్ బి డిపార్ట్ మెంట్ లో 467 ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీ6,790 పాఠశాలల్లో భవిష్యత్ నైపుణ్యాలపై బోధనఫెర్రో అల్లాయ్ పరిశ్రమలకు విద్యుత్

మిగతా 2లో..





## తొమ్మిది స్థానాల్లో ఎంఐఎం పోటీ

తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 119 స్థానాలకు గాను 9 చోట్ల ఎంఐఎం పోటీ చేయబోతోంది. తమ అభ్యర్థుల తొలి జాబితాను ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ విడుదల చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు అహ్మద్ పాషా ఖాద్రీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్ లకు ఈసారి ఒవైసీ పక్కన పెట్టారు.

**ఎంఐఎం తొలి జాబితా:**

చాంద్రాయణగుట్ట - అక్బరుద్దీన్ ఒవైసీ, నాంపల్లి - మజీద్ హుస్సేన్, మలక్ పేట్ - అహ్మద్ బలాలా, యాకుత్ పురా - జాఫర్ హుస్సేన్, చార్మినార్ - జుల్ఫికర్, కార్వాన్ - కౌసర్ మొహియుద్దీన్

బహదూర్ పురా, జూబ్లీ హిల్స్, రాజేంద్రనగర్ స్థానాల అభ్యర్థులను ఇంకా ప్రకటించాల్సి ఉంది.




## అలాంటి వాళ్లకే ఓటేయండి

- తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన వెంకయ్యనాయుడు
- రేణిగుంట ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడిన భారత మాజీ ఉపరాష్ట్రపతి
- ఓటు హక్కు ప్రాధాన్యత వివరించిన వైనం
- ప్రలోభాలకు గురైతే ఐదేళ్లు బాధపడాల్సి ఉంటుందని వెల్లడి


2లో..



## సుప్రీంకోర్టులో సీఎం జగన్ కు ఎదురుదెబ్బ

2లో..


## లోక్‌సభ ఎన్నికల బరిలో కంగనా



తెలంగాణ వీణ , జాతీయం : రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నట్టు బాలీవుడ్ నటి కంగనా రనౌత్ సంకేతాలు పంపింది. శ్రీకృష్ణుడి ఆశీస్సులు లభిస్తే తాను రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆమె స్పష్టం చేసింది. కంగనా శుక్రవారం ద్వారకాలో కృష్ణుడి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారా అని విలేకరులు ప్రశ్నించగా కృష్ణుడి కృప ఉంటే ఎన్నికల బరిలో దిగుతానని పేర్కొంది. ఆమె నటించిన తేజాస్ చిత్రం ఇటీవల విడుదల కాగా అందులో భారత వైమానిక దళ పైలట్‌గా కంగనా నటించింది. సనాతన ధర్మం జెండా విశ్వవ్యాప్తంగా ఎగరాలని తాను ఆకాంక్షిస్తున్నానని ఆమె చెప్పుకొచ్చింది. సముద్రంలో మునిగిన ద్వారకా నగర అవశేషాలను వీక్షించేందుకు యాత్రికులను అనుమతించేలా ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది. ద్వారకాధీశుడిని చూసేందుకు తాను వీలుచిక్కినప్పుడల్లా ఇక్కడకు వస్తుంటానని కంగనా తెలిపింది. ద్వారక అద్భుతమైన దైవిక నగరమని, ఇక్కడ ప్రతిఒక్కటీ అబ్బురపరిచేలా ఉంటుందని ఆమె పేర్కొంది.

## కొత్త ప్రభాకర్ వీడియో మెసేజ్

### ఇంకా ఐసీయూ బెడ్‌పైనే



తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తి దాడి ఘటన. ప్రచారానికి వెళ్లిన సందర్భంలో పట్టపగలే.. అందరూ చూస్తుండగానే.. కరచాలనం చేసేందుకు వస్తున్నట్టు వచ్చి ఒక్కసారిగా కత్తితో పొడిచిన ఈ ఘటనలో.. కొత్త ప్రభాకర్ రెడ్డి కడుపు భాగంలో గాయమైంది. మూడించుల మేర కత్తి లోపలికి దిగినట్టు వైద్యులు తెలిపారు. చిన్నపేగు నాలుగు స్థానాల్లో దెబ్బతిందని వైద్యులు వెల్లడించారు. దీంతో.. ఆయనకు సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో నాలుగు గంటల పాటు సర్జరీ నిర్వహించి.. సుమారు 15 సెంటీమీటర్ల పొడవు చిన్నపేగును తొలిగించారు. అయితే.. బయట నుంచి చూస్తే చిన్నగాయంగా కనిపించినా.. కోలుకునేందుకు చాలా సమయం పడుతుందని వైద్యులు వెల్లడించారు. అయితే.. ప్రస్తుతం కొత్త ప్రభాకర్ రెడ్డికి కాస్త ఇన్ఫెక్షన్ లక్షణాలు ఉన్నట్టు తెలిపిన వైద్యులు.. ఆయనను ఐసీయూలోనే ఉంచి చికిత్స అందిస్తున్నారు. కనీసం 15 రోజుల పాటు ఆయన ఆస్పత్రిలోనే ఉండాల్సిందిగా డాక్టర్లు సూచిస్తున్నారు.

ఇదిలా ఉంటే.. కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి జరిగినప్పటి నుంచి ఆయన అభిమానులు.. బీఆర్ఎస్ శ్రేణులు..

మిగతా 2లో..



# తుది అంకానికి చేరిన రాజశ్యామల యాగం

హైదరాబాద్, తెలంగాణ వీణ :ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన రాజశ్యామల యాగం తుది అంకానికి చేరుకుంది. యాగశాలలో ఆఖరి రోజు రాజ శ్యామల అమ్మవారు నర్తన కాళి అవతారంలో దర్శనమిచ్చారు. విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు యాగ క్రతువును పర్యవేక్షిస్తున్నారు. పూర్ణాహుతి ముహూర్త సమయానికి రాజశ్యామల అమ్మవారి మంత్రాలను మూడు లక్షల సార్లు హవనం అయ్యేలా పండితులతో చర్చించారు. కుంభోద్వాసన చేసిన అనంతరం యాగంలో మంత్రించిన జలాలను ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులపై చల్లుతారు. అలాగే యాగ భస్మాన్ని కేసీఆర్ నుదుట దిద్దుతారు. యాగం ప్రారంభానికి ముందు కేసీఆర్ దంపతులు ధరించిన కంకణాలను యాగ శాలలో కంకణ విసర్జన ద్వారా పీఠాధిపతులకు అందిస్తారు. దీంతో రాజశ్యామల యాగం పరిసమాప్తం అవుతుంది. వేద పండితులు మహదాశీర్వచనం అందించిన తర్వాత పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామికి కేసీఆర్ పాదపూజ చేస్తారు. విశాఖ శ్రీ శారదాపీఠం నుంచి రప్పించిన రాజశ్యామల అమ్మవారి శేష వస్త్రాలను సీఎం దంపతులకు అందిస్తారు. శుభసూచికంగా పండితులంతా పసుపు వస్త్రాలను ధరించి యాగశాలకు హాజరయ్యారు.

# ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం




మొదటిపేజీ తరువాయి..
చార్జీల మినహాయింపు వ్యవసాయ సహకార శాఖకు రూ.5 వేల కోట్లకు గ్యారెంటీతో మార్క్ ఫెడ్ ద్వారా రుణం పోలవరం నిర్వాసితుల ఇళ్ల పట్టాలు, స్థలాల రిజిస్ట్రేషన్లకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుం, యూజర్ చార్జీల మినహాయింపు నిర్ణయాన్ని ర్యాటిఫై చేసిన ప్రభుత్వం.

# కొత్త ప్రభాకర్ వీడియో మెసేజ్

మొదటిపేజీ తరువాయి..
తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆయనను చూసేందుకు మెదక్, దుబ్బాక, సిద్ధిపేట ప్రాంతాలను నుంచి హైదరాబాద్‌కు తరలివస్తున్నారు. అయితే.. ఆయనను ఇంకా ఐసీయూలోనే ఉంచటం వల్ల ఎవరినీ చూసేందుకు అనుమతించట్లేదు. అందులోనూ.. ఇన్ఫెక్షన్ లక్షణాలు కూడా కనిపించటంతో.. మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇలాంటి సమయంలో.. బయటి వ్యక్తులను వైద్యులు అనుమతించకపోవటం గమనార్హం. అయినా సరే.. శ్రేణులు ఆస్పత్రి వద్దకు వచ్చి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు తిప్పలు పడుతున్నారు. తన కార్యకర్తలు తన కోసం పడుతున్న తిప్పలు తెలుసుకున్న కొత్త ప్రభాకర్ రెడ్డి.. ఐసీయూ బెడ్ మీది నుంచే.. వీడియో మెస్సేజ్ ఇచ్చారు. "భగవంతుని ఆశీస్సులతో.. మీ ఆశీర్వాదంతో.. ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డా. కొద్ది రోజుల్లోనే మీ ముందుకి తిరిగి వస్తా. దయచేసి నన్ను చూడడానికి హాస్పిటల్‌కి రాకండి. వచ్చి మీరు ఇబ్బంది పడకండి. ఇప్పటికీ ఐసీయూలోనే ఉన్నా.. కాబట్టి ఆస్పత్రి సిబ్బంది ఎవ్వరినీ లోపలికి పంపించరు. అందుకే ఎవ్వరూ హైదరాబాద్ రాకండి. త్వరలో నేనే వస్తా.. థ్యాంక్యూ." అంటూ ఆస్పత్రి బెడ్ మీద నుంచే కార్యకర్తలకు కొత్త ప్రభాకర్ రెడ్డి వీడియో సందేశం ఇచ్చారు.

# అసదుద్దీన్ బీఆర్ఎస్ పార్టీని నడుపుతున్నాడు

మొదటిపేజీ తరవాయి..
ఒక్కరోజు కూడా ముఖ్యమంత్రి కేసిఆర్ సెక్రటెరియట్‌కి రాలేదు. దేశంలో ఉగ్రవాదం, మతకల్లలు లేకుండా శాంతియుతంగా పాలన కొనసాగుతుంది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఘనత మోదీది. రక్తపు బొట్టు చిందకుండా రామమందిర నిర్మాణం కొనసాగుతుంది. డిసెంబర్ 3వ తేదీన తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలి. కామారెడ్డి నుంచి బీజేపీ అభ్యర్థి రమణారెడ్డిని గెలిపించి అయోధ్యలో రామామందిర దర్శనంకి తీసుకురావాలి. గత మూడున్నర సంవత్సరాలుగా ఉచితంగా రేషన్ బియ్యాం, ఎరువుల పైన రైతులకి సబ్సిడి కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. జాతీయ రహదారులన్ని కేంద్ర ప్రభుత్వం వేస్తే, రాష్ట్ర ప్రభుత్వం వేసిందని కేసీఆర్ ప్రచారం చేసుకుంటున్నాడు. 80 వేల కోట్లు అప్పు చేసి నరేంద్ర మోదీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి ఇస్తే కేసీఆర్ కమీషన్లు తీసుకున్నాడు. 1969లో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో 368 మంది విద్యార్థులు జై తెలంగాణ అంటే...కాంగ్రెస్ ప్రభుత్వం వారిని కాల్చి





చంపింది. 1200 బిడ్డల ఆత్మబలిదానల వల్ల తెలంగాణ రాష్ట్రం సాకారమైంది'' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

**కేసీఆర్ కుటుంబం బంగారు కుటుంబంగా మారింది: కిషన్‌రెడ్డి**

''సకల జనుల సమ్మె, వంట వార్పులల్లో పాల్గొన్న ఉద్యమ కారులు ఎవ్వరూ బీఆర్ఎస్ పార్టీలో లేరు. గజ్వేల్‌లో రెండు సార్లు గెలిచిన సీఎం, ఏ ఒక్కసారి ప్రజలను కలువలేదు. గజ్వేల్‌లో ఓడిపోతాననే కేసీఆర్ కామారెడ్డికి వస్తున్నాడు. బంగారు తెలంగాణ చేస్తానని చెప్పిన కేసీఆర్ వారి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నాడు. రైతుల పక్షపాతి ప్రభుత్వం తెలంగాణలో రావాలి. ఏ ఒక్క టీచర్, ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులని రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయలేదు. నోటిఫికేషన్ల పేరుతో నిరుద్యోగులని కేసీఆర్ మోసం చేస్తున్నాడు. కామారెడ్డి నుంచి మార్పు రావాలి. ఈటలను గజ్వేల్‌లో ఓడిస్తానని కేసీఆర్ అంటున్నారు.. కామారెడ్డిలో రమణారెడ్డి కేసీఆర్‌ని ఓడిస్తాడు. కేసీఆర్ ఈ ఎన్నికల్లో ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన కేసీఆర్ ఓడిపోవడం ఖాయం. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే కుటుంబ పాలన, రాజకార్ల పాలన కొనసాగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఊర్లో పది, పదిహేను బెల్ట్ దుకాణాలను అనుమతిచ్చింది'' అని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్

తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : జర్నలిస్టులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి జర్నలిస్ట్‌కు 3 సెంట్ల స్థలం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు ఎన్నికల హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టున్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు.. రూ. 19 వేల కోట్ల పెట్టుబడుల పరిశ్రమల ఏర్పాటు, సమగ్ర కుల గణన, ఏపీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ తదితర అంశాలపై చర్చించిన కేబినెట్ అందుకుఆమోద ముద్ర వేసింది. కులగణనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అణగారిన వర్గాల అభ్యున్నతికి కులగణన మరింత ఉపయోగపడుతుందని సీఎం జగన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే సమయంలో జ.గనన్న సురక్ష కార్యక్రమానికి కేబినెట్ అభినందనలు తెలిపింది. ఈ మేరకు సీఎం జగన్ మాట్లాడుతూ.. మంత్రులందరూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ఆదేశించారు.





# నిజామాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ కాన్వాయ్ తనిఖీ

హైదరాబాద్, తెలంగాణ వీణ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కాన్వాయ్‌ని అధికారులు తనిఖీ చేశారు. నిజామాబాద్‌లో ఆయన కాన్వాయ్‌ని ఆపిన కేంద్ర బలగాలు నిశితంగా తనిఖీ చేశాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేసీఆర్ తెలంగాణవ్యాప్తంగా ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నేడు బైంసా, ఆర్మూర్, కోరుట్ల నియోజకవర్గాల్లో సభల కోసం హైదరాబాద్ నుంచి నిజామాబాద్ బయలుదేరారు. ఈ సమయంలో కేంద్ర బలగాల నిఘా బృందం కేసీఆర్ కాన్వాయ్‌ని తనిఖీ చేసింది. ఇటీవల మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌ల కాన్వాయ్‌లను కూడా అధికారులు తనిఖీ చేశారు.

# ఓటరు తమ ఓటు వివరాలు తెలుసు కోవాలి

తెలంగాణ వీణ ,ఏపీ బ్యూరో ఏలూరు, నవంబర్ 3:భారత ఎన్నికల కమీషన్ వారు ది.04.11.2023, 05.11.2023, 02.12.2023మరియు 03.12.2023 వ తేదిలలో అన్ని పోలింగ్ కేంద్రములలో ఓట్లు నమోదు నిమిత్తం 'స్పెషల్కాంపెయిన్ " నిర్వహించవలసినదిగా ఆదేశములు జారీ చేసి యున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గము ఎలక్టోరల్ రిజిషన్ అధికారి మరియు జడ్పీ సీఈవో కె.సుబ్బారావు తెలిపారు. నెం. 65 ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గములోని 212 పోలింగ్ కేంద్రములలో బి ఎల్ వో ఆధ్వర్యంలో EROSAERO ల పర్యవేక్షణలో పై తెలిపిన తేదిలలో స్పెషల్ కాంపెయిన్ చేసి నిర్వహించబడును. కావున ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గములోని ప్రజలు అందరూ అవకాశము సద్వినియోగపరచుకొనవలసినదిగా తెలియపరచడమైనదన్నారు. గూగుల్ ప్లే స్టోర్ నందు NVSP (Voter Helpline) యాప్ డౌన్ లోడ్ చేసుకొని గాని లేదా Voters వెట్ పోల్ లైన్ ద్వారా ప్రతీ ఓటరు తమ ఓటు వివరములు ప్రజలు తెలుసుకొనవచ్చునని మరియు క్రింది చెలిపిన పాఠం లను నేరుగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు క్లియుత భారత ఎన్నికల కమీషన్ వారు అవకాశం కల్పించినారని తెలియజేసియున్నారు. సదరు స్పెషల్ కాంపెయిన్ కార్యక్రమములో ఈ క్రింది తెలిపిన విధముగా దరఖాస్తులు చేసుకొనవచ్చును. కొత్తగా ఓటరు నమోదు కొరకు ఫారం 6, మరణించిన ఓటరును తొలగించుటకు ఫారం 7, ఇప్పటివరకు ఓటరు జాబితాలో నమోదు చేసిన వివరములు సవరణ కొరకు ఫారం 8 వినియోగించవచ్చు.

## సుప్రీంకోర్టులో సీఎం జగన్ కు ఎదురుదెబ్బ

లంగాణ వీణ , ఏపీ బ్యూరో :ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అక్రమాస్తుల కేసు విచారణలో జాప్యం జరుగుతోందని వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అంతేకాదు కేసు విచారణను హైదరాబాద్ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్ ను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా జగన్ కేసులో విచారణ ఎందుకు ఆలస్యం అవుతోందని సీబీఐని ప్రశ్నించింది. విచారణ ఆలస్యానికి గల కారణాలు చెప్పాలంటూ సీబీఐకి నోటీసులు జారీ చేసింది. రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్ ను ఎందుకు విచారించకూడదో చెప్పాలని ఆదేశించింది. జగన్ సహా కేసులోని ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది.









# అలాంటి వాళ్లకే ఓటేయండి

తిరుమల తెలంగాణ వీణ : భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తిరులమ శ్రీవారి దర్శనం కోసం వెళుతూ రేణిగుంట ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో, ఓటు హక్కు గురించి ఆయన తన అభిప్రాయాలను పంచుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అయితే, ఎలాంటి వాళ్లను ఎన్నుకోవాలన్న ఆలోచన వచ్చినప్పుడు, నీతినిజాయతీతో వ్యవహరించే వ్యక్తులకు ఓటు వేయాలని సూచించారు. అవినీతికి పాల్పడని, అక్రమాలు చేయని నేతలను మాత్రమే ఎన్నుకోవాలని, అలా కాకుండా ప్రలోభాలకు గురై ఓటు వేస్తే మాత్రం ఐదేళ్లు బాధ పడాల్సి ఉంటుందని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. ప్రలోభాలు తాత్కాలికమైనవని అన్నారు. ఎన్నికల్లో కులం, ధనం కాకుండా అభ్యర్థి గుణం చూడాలని ఓటర్లకు దిశా నిర్దేశం చేశారు.



## వైసీపీ ప్రభుత్వంపై
# మండిపడ్డ దేవినేని ఉమ




తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : టీడీపీ అధినేత చంద్రబాబు జాతి సంపద సృష్టించే వారని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమ అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టును దేవినేని ఉమ సందర్శించి.. గోదావరికి పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "పట్టిసీమ ఒక నాయకుడి విజన్, ఆలోచన, ఆచరణ. పట్టిసీమ ద్వారా కృష్ణమ్మను గోదావరి తల్లిని పవిత్ర సంగమంలో కలిపిన ఒక మహా నాయకుడిని రాజమండ్రి జైల్లో నిర్బంధం చేశారు. విశాఖలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజీ మీద సదస్సు జరుగుతుంది. ప్రభుత్వం ఐదు కోట్లు ఖర్చు పెడుతుంది. దీని గురించి సీఎం ఐదు నిమిషాలు కూడా మాట్లాడలేదు. 90 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. విద్యార్థులు, ఇంజనీర్లు ఉన్నారు. కేంద్ర జల వనరుల శాఖ మంత్రి షెకావత్ కూడా ఉన్నారు. ఒక్క మాట కూడా నదుల అనుసంధానం గురించి ముఖ్యమంత్రి మాట్లాడలేదు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నువ్వు అర్హుడవా?, 151 మంది ఎమ్మెల్యేల్లో ఒక్కడైనా వచ్చి ఈ పట్టిసీమ నేలను చూశారా?." అని ప్రశ్నించారు. "పట్టిసీమ కట్టినోడు 52 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నారు. చేతకాని ముఖ్యమంత్రి, అసమర్థులైన మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ రాష్ట్రానికి అవసరమా?, పక్క రాష్ట్రంలో కాళేశ్వరం ప్రారంభోత్సవానికి డ్రామాలాడి వెళ్లి కొబ్బరికాయలు కొట్టి వచ్చారు. రూ.1600 కోట్లు ఖర్చుపెట్టిన పట్టిసీమ రూ.50 వేల కోట్ల సంపాదన సృష్టించింది. ఇక్కడ 24 పంపులు ఉంటే నీళ్ల అవసరం ఎక్కువగా ఉన్నా ప్రస్తుత పరిస్థితుల్లో 18 పంపులు ఆడిస్తున్నారంటే ఇంత చేతగాని పనికిమాలిన ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఎవరైనా ఉంటారా?, అదే చంద్రబాబు ఈ కష్టకాలంలో ముఖ్యమంత్రిగా ఉంటే 24 పంపులు ఆడించి.. 100 టీఎంసీలు గోదావరి నీళ్లు తీసుకెళ్లేవారు. బుల్లెట్ దింపుతాను అన్నవాడు అడ్రస్ లేకుండా పోయాడు ! ఇప్పుడున్న ఇరిగేషన్ మంత్రి పోలవరం గురించి నన్ను అడగవద్దు అంటూ చేతులెత్తేశాడు!, ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేను అన్నారు." అని విమర్శించారు.

## ఓటరు తమ ఓటు
# వివరాలు తెలుసు కోవాలి

తెలంగాణ వీణ ,ఏపీ బ్యూరో: ఏలూరు, నవంబర్ 3:భారత ఎన్నికల కమీషన్ వారు ది.04.11.2023, 05.11.2023, 02.12.2023మరియు 03.12.2023 వ తేదిలలో అన్ని పోలింగ్ కేంద్రములలో ఓట్లు నమోదు నిమిత్తం 'స్పెషల్కాంపెయిన్ " నిర్వహించవలసినదిగా ఆదేశములు జారీ చేసియున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గము ఎలక్టోరల్ రిజిషన్ అధికారి మరియు జడ్పీ సీఈవో కె.సుబ్బారావు తెలిపారు.

**నెం. 65 ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గములోని 212**

పోలింగ్ కేంద్రములలో బి ఎల్ వో ఆధ్వర్యంలో EROSAERO ల పర్యవేక్షణలో పై తెలిపిన తేదిలలో స్పెషల్
కాంపెయిన్ చేసి నిర్వహించబడును. కావున ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గము లోని ప్రజలు అందరూ
అవకాశము సద్వినియోగపరచుకొనవలసినదిగా తెలియపరచడమైనదన్నారు.
గూగుల్ ప్లే స్టోర్ నందు NVSP (Voter Helpline) యాప్ డౌన్ లోడ్ చేసుకొని గాని లేదా
Voters వెట్ పోల్ లైన్ ద్వారా ప్రతీ ఓటరు తమ ఓటు వివరములు ప్రజలు తెలుసు కొనవచ్చునని
మరియు క్రింది చెలిపిన పాతం లను నేరుగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు క్లియుత భారత
ఎన్నికల కమీషన్ వారు అవకాశం కల్పించినారని తెలియజేసియున్నారు.
సదరు స్పెషల్ కాంపెయిన్ కార్యక్రమములో ఈ క్రింది తెలిపిన విధముగా దరఖాస్తులు
చేసుకొనవచ్చును.
కొత్తగా ఓటరు నమోదు కొరకు ఫారం 6,
మరణించిన ఓటరును తొలగించుటకు ఫారం 7,
ఇప్పటివరకు ఓటరు జాబితాలో నమోదు చేసిన
వివరములు సవరణ కొరకు ఫారం 8 వినియోగించవచ్చు.



## గ్యాస్ కనెక్షన్ సమస్యపై గంటలోనే
# పరిష్కారం చూపిన జెసి



తెలంగాణ వీణ ,ఏపీ బ్యూరో : ఏలూరు, కామవరపు కోట, నవంబర్, 3: మండల స్థాయి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించేందుకు మండల స్థాయిలో కూడా జగనన్నకు చెబుదాం(జేకేసీ) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి పేర్కొన్నారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం డివిజన్ కామవరపుకోట మండలానికి సంబంధించి జేకేసీ కార్యక్రమాన్ని స్థానిక శ్రీ చిన రాజప్ప ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి .లావణ్య వేణి జంగారెడ్డి గూడెం ఆర్డీవో కె . అద్దయ్య, ప్రత్యేక అధికారి ఎం. రాజు, డ్వామా పిడి. రాంబాబు డిపిఓ టి. శ్రీనివాస్ విశ్వనాథ్ లతో కలిసి కామవరపుకోట మండలం చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి బుధవారం, శుక్రవారం మండలస్థాయిలో జగనన్న చెబుదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో జరుగుతున్న జగననన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరయ్యే జిల్లా స్థాయి అధికారులు అందరూ మండల స్థాయి జేకేసీ కార్యక్రమాన్ని కూడా హాజరవడం ద్వారా మండల స్థాయి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కామవరపు కోట మండల జగనన్నకు చెబుదాం కార్యక్రమంలోవివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భూ సమస్యలు, హౌసింగ్, తాగునీరు, విద్యుత్తు, సమస్యలు, సర్వే తదితర అంశాలపై మొత్తం 132 అర్జీలు అందాయని వాటి పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో నమోదైన అర్జీలకు సబంధించి ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన చేసి నివేదికలు అందజేయనున్నట్లు వివరించారు.

**అందిన అర్జీలలో కొన్ని....**

పాత కామవరపుకోటకు చెందిన బొట్టపాటి కనక దుర్గ గత కొంతకాలం నుంచి గ్యాస్ కనెక్షన్ నిమిత్తం ధరఖాస్తు పెట్టుకొని గ్యాస్ కనెక్షన్ మంజూరు కాగా గ్యాస్ కనక్షన్ లో పేరు తప్పుగా నమోదుకాగా పేరును సవరించలేదని గ్యాస్ కనెక్షన్ రాక చాలా ఇబ్బందులు పడుతున్నానని తనపేరుమీద గ్యాస్ కనెక్షన్ ఇప్పించమని అలాగే కొండగూడెం కు చెందిన లింగాల నాగేశ్వరరావు గ్యాస్ కనక్షన్ లో వేరే పేరు నమోదు కాగా గ్యాస్ కనెక్షన్ నిలిచిపోయిందని వీరిరువురు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు అర్జీ అందజేయడం జరిగింది. జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా సివిల్ సప్లైయిస్ అధికారిని పిలిపించి తక్షణమే పేరును మార్పుచేసి వారిరువురికి గ్యాస్ కనెక్షన్ అందజేయడం జరిగింది. వారు ఎంతో సంతోషంతో ఎన్నో యేళ్లుగా గ్యాస్ కనెక్షన్ లేక ఇబ్బంది పడుతున్న మాకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా మాకు మేలు జరిగిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. జాగిడి గూడెం గ్రామానికి చెందిన రోశయ్య తమ భూమిని ఆన్ లైన్ చేయుమని అర్జీ అందజేశారు. రామన్న పాలెంకు చెందిన రమాదేవితమకు ప్రభుత్వ భూమి కిపట్టా మరియు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలనిఅర్జీ సమర్పించారు. కామవరపుకోట కు చెందిన నాగేశ్వరరావు తన భూమిని అన్యాక్రాంతం చేసిన వారి నుంచి తన భూమిని అప్పగించమని కోరుతూ అర్జీ అందజేశారు. కార్యక్రమంలో జెడ్ పి టి సి కడిమి రమేష్, యడవల్లి సర్పంచి పొన్నాల అనిత , తాహసిల్దార్ సత్యనారాయణ, యంపిడిఓ శ్రీదేవి, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, స్థానిక ప్రజాప్లతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్

**వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల విడుదల**

**తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం**

**రూ.300 టికెట్లు విడుదల చేస్తున్న టీటీడీ**

**మొత్తం 2 లక్షల 25 వేల టికెట్లు విడుదల**



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో: తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. డిసెంబరు 23 నుంచి 2024 జనవరి 1వ తేదీ వరకు.. శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన 2.25 లక్షల రూ.300/- దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తున్నట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. నవంబరు 10వ తేదీ ఆన్‌లైన్‌లో ఈ టికెట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా.. తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ ఏడాది డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామన్నారు. తిరుపతిలోని 9 కేంద్రాలలో 100 కౌంటర్లలో.. డిసెంబరు 22వ తేదీ వైకుంఠ ద్వార దర్శనం 10 రోజులకు టైంస్లాట్ సర్వదర్శనం టోకెన్లు 4.25 లక్షలు విడుదల చేస్తామన్నారు. డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు ప్రత్యేక దర్శనాలైన చంటిపిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్ఆర్ఐల దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23 నుండి 2024 జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనం కోసం రోజుకు 2000 టికెట్లు చొప్పున ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. భక్తులు శ్రీవాణి ట్రస్టుకు రూ.10 వేలు విరాళం ఇవ్వడంతోపాటు రూ.300/- దర్శన టిక్కెట్ కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ టికెట్లను పొందిన భక్తులకు మహా లఘు దర్శనం(జయ విజయుల వద్ద నుంచి మాత్రమే) ఉంటుందన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాలని కోరారు. అలాగే తిరుమలకు వెళ్లే అలిపిరి నడక మార్గంలో వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ఈవో సూచించారుజ. అక్టోబరు 24 నుంచి 27వ తేదీ మధ్యలో .. శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయం నుంచి రిపీటర్ మధ్య ప్రాంతంలో.. రెండు చిరుతలు, ఒక ఎలుగుబంటి తిరుగుతున్నట్టుగా కెమెరా ట్రాప్‌లో నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. కావున నడకదారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని, గుంపులుగానే వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు 2024వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతిలోని అన్ని టీటీడీ పుస్తక విక్రయశాలల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా 12 పేజీల క్యాలెండర్లు, డైరీలు, టేబుల్ టాప్ క్యాలెండర్లను భక్తులు కొనుగోలు చేయొచ్చన్నారు. తిరుమల, తిరుపతి, ఆన్‌లైన్‌తో పాటుగా.. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబై, ఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు.. నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలులోని టీటీడీ కల్యాణమండపాల్లో క్యాలెండర్లు, డైరీలు విక్రయాల కోసం అందుబాటులో ఉన్నాయన్నారు.

**నాల్గవ పిల్లల సంబరాలు పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్**

**వె. ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్సీ షేక్ సాబ్జి**

తెలంగాణ వీణ,ఏపీ బ్యూరో : ఏలూరు, నవంబరు,3: చిన్నారుల్లోదాగివున్న వివిధ నైపుణ్యాలను ప్రదర్శించడంతో పాటు వారిలో మానసిక ఉల్లాసం, వికాసం పెంచేందుకు బాలోత్సవం ఎంతోదోహదపడుతుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం హేలాపురి బాలోత్సవం నాల్గవ పిల్లల సంబరాలు పోస్టర్ ను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ ఏలూరులో డిశంబరు 16,17 తేదీల్లో నిర్వహించే హేలాపురి బాలోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ బాలోత్సవాలు ప్రతి చిన్నారి వారి జీవితకాలమంతా ఈఅనుభవాలను వారి గుండెల్లో చెరగని ముద్రగా గుర్తుండేలా ఈ ఉత్సవాలను నిర్వహించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఎమ్మెల్సీ శ్రీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ డిశంబరు 16,17 తేదీల్లో ఏలూరు శ్రీ సురేష్ చంద్ర బహుగుణ(పోలీసు) స్కూలు వేదికగా నాల్గవ హేలాపురి బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏలూరు నగరం,రూరల్, పెదపాడు, పెదవేగి, దెందులూరు, భీమడోలు, ముసునూరు మండలాల నుంచి 400 స్కూల్స్ కు చెందిన ఎల్ కెజి నుండి 10వ తరగతి విద్యార్థులను ఈ బాలోత్సవంలో పాల్గొనడానికి ఆహ్వానిస్తున్నామన్నారు. వ్యక్తిగత ప్రతిభ, ప్రదర్శన, విద్యార్థులకు ఎకడమిక్ కల్చరల్ ప్రతిభను వెలికితీసేందుకు ఈ ఉత్సవారు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో బాలోత్సవం ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి మ్యూజియం వి ఆర్ కృష్ణారావు నిర్వాహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు ఆహ్వాన సంఘం ఆఫీస్ బేరర్స్ స్నేహితులు వై .ఆనంద నాయుడు, శ్రీహరికోటి, ఎస్.కస్తూరి రావు, వి సురేష్, పి శ్రీనివాస రావు, కే శ్రీనివాసరావు, పి సూర్య ప్రకాశరావు లు పాల్గొన్నారు.

## రానున్న సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించిన
# రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

తెలంగాణ వీణ ,ఏపీ బ్యూరో: ఏలూరు, నవంబర్, 3... రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు ప్రణాళికబద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో, జిల్లా ఎస్.పి లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్, చెక్ పోస్టు ల ఏర్పాటు, కమ్యూనికేషన్ వ్యవస్థ తదితర అంశాలపై రాబోయే ఎన్నికలకు సంబంధించి సమగ్ర వివరాలు ముందస్తు ఏర్పాట్లపై జిల్లాల వారీగా ఆయన సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏలూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, డిఆర్ఓ యం. వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారారాష్ట్ర ప్రధన ఎన్నికల అధికారికి వివరించారు. ఎన్నికల నిర్వహణకు మానవ వనరులు, ఎన్నికల సమాగ్రి, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు సంబంధించి మ్యాపింగ్, సి విజిల్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కమ్యూనికేషన్ ప్లాన్, తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. ఎన్నికల నిర్వహణకు మూడంచెల భద్రతా ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు స్టేట్ ఫోర్స్ నియామక ప్రణాళిక, స్ట్రాంగ్ రూం, రిసెప్షన్ సెంటర్ తదితర ప్రాంతాల్లో సెక్యూరిటీ ప్లాన్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా శాంతి భద్రతల పర్యవేక్షణ తదితర అంశాలను వివరించారు.





## వైఎస్ షర్మిల రాజశేఖర్ రెడ్డి బిడ్డ అయితే తోపా? : అసదుద్దీన్



తెలంగాణ వీణ , హైదరాబాద్ : వైఎస్సార్ అధినేత్రి వైఎస్ షర్మిలారెడ్డిపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నుంచి తప్పుకున్నట్లు షర్మిల ప్రకటన చేశారు. దీనిపై అసద్ మాట్లాడుతూ... ''షర్మిల ఎవరో నాకు తెలియదు... ఎందుకు ఎన్నికల్లో పోటీ చేయడం లేదో తెలియదు. రాజశేఖర్ రెడ్డి బిడ్డ అయితే తోపా... అది ప్రజలు నిర్ణయిస్తారు'' అంటూ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ ఎవ్వరి మద్దతు లేకుండా అధికారంలోకి వస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. తొమ్మిది నియోజక వర్గాల్లో ఎంఐఎంకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో శాంతి సామరస్యాలు ఉండాలి అంటే అది బీఆర్ఎస్ వల్లే సాధ్యమని చెప్పుకొచ్చారు. రాజేంద్రనగర్‌లో ప్రకాష్ గౌడ్ , జూబ్లీహిల్స్‌లో మాగంటి గోపీనాథ్ ఇద్దర్నీ ఓడగొడతామని స్పష్టం చేశారు. అంబర్ పేట నుంచి కిషన్ రెడ్డి పారిపోయారని.. ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ నుండి పోటీ చేయాలన్నారు. రాహుల్ గాంధీ అమేథీలో ఓడిపోయారని.. మీడియా అందరినీ అమేథీ తీసుకుపోతే పారిపోయి వస్తారంటూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారన్నారు. కాంగ్రెస్‌లో సీఎం ''నువ్వా నేనా'' అని కొట్లాడుతున్నారని అన్నారు. బండి సంజయ్ బీసీ కదా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎందుకు తొలగించారని నిలదీస్తూ.. ఇక బీసీని ముఖ్యమంత్రిని చేస్తామంటే ఎలా నమ్మాలని అసదుద్దీన్ వ్యాఖ్యలు చేశారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాసాని జ్ఞానేశ్వర్



తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్ష పదవికి ఇటీవల రాజీనామా చేసిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఈ రోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాసానితో పాటు పలువురు నేతలు కూడా బీఆర్ఎఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమం ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రంలో జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... ఈ రోజు చాలా సంతోషంగా ఉందని, తనకు పాతమిత్రుడైన కాసాని ఎప్పుడో పార్టీలోకి రావాల్సిందని, కాకపోతే కాస్త ఆలస్యమైందని అన్నారు. బండ ప్రకాశ్‌తో పాటు కాసానికి సముచితం స్థానం కల్పించేవాడినని, ఇప్పటికైనా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యులయ్యేందుకు బీఆర్ఎస్‌లోకి వచ్చినందుకు మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ముదిరాజ్ సామాజికవర్గ నాయకులకు చాలా అవకాశాలు కల్పిస్తామని, రాజ్యసభ, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, మేయర్లు ఇలా ఎన్నో పదవులు వరిస్తాయన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రభుత్వపరంగా ఎన్నో పథకాలను అమలు చేశామని, రాజకీయంగానూ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈటల రాజేందర్ వంటి వ్యక్తులు పార్టీ నుంచి వెళ్లినా అంతకంటే పెద్దనాయకులు కాసాని, మిగతా నాయకులు, అతని అనుచరులంతా బీఆర్ఎస్ కుటుంబంలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు

# హ్యాట్రిక్ ఖాయం: మహేందర్ రెడ్డి





తెలంగాణ వీణ,శామీర్‌పేట: మండలంలోని లాల్ గడి మలక్ పేట్ గ్రామాల్లో శుక్రవారం పార్టీ ప్రచార కార్యాలయాలను ప్రారంభించి ఇం టింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షతులై బిఆర్ఎస్ కు మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు. కెసిఆర్ నేతృత్వంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్, ఎంపీపీ ఎల్లుభాయి బాబు, జడ్పీటీసీ అనిత లాలయ్య, సర్పంచ్ లు బాలమణి, ఆంజనేయులు, వనజ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, ఇందిరా రాజిరెడ్డి, పార్టీ అధ్యక్షులు మేడి రవి, బండి రవి, ఉపసర్పంచ్ రమేష్ యాదవ్,సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, డైరెక్టర్ భూ మి రెడ్డి, నాయకులు మురళి, నర్సింహా రెడ్డి, అఫ్జాల్ ఖాన్, అంజి రెడ్డి, చంద పాషా,మురళి చారీ, హరిశంకర గౌడ్, బాబు, నర్సింగ్ రావు,రమేష్, నగేష్, ఎల్లమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రష్ యాదవ్

తెలంగాణ వీణ,శామీర్‌పేట: తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని పోతాయిపల్లి లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు హాజరై తూముకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్రారెంటీలను ప్రజలకి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశాయని ప్రజల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని మీరందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. టిపిసిసి సీని యర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తూముకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. జైపాల్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, పోతాయిపల్లి 15 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల బల్వంత్ రెడ్డి, కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులు,మరియు మాజీ ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కమిటీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల కాంగ్రెస్‌కు మద్దతివ్వడంపై మల్లు భట్టి విక్రమార్క స్పందన

తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరి నుంచి తప్పుకొని, కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలన్న వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వైఎస్ రాజశేఖరరెడ్డి బిడ్డగా కీలకమైన ఎన్నికల్లో షర్మిల తమతో రావడం శుభపరిణామం అన్నారు. గత హుజూరాబాద్ ఎన్నికల సమయంలో ఓట్ల కోసమే కేసీఆర్ దళితబంధు పథకాన్ని తీసుకు వచ్చారని ఆరోపించారు. దళితబంధు పథకానికి బడ్జెట్‌లో రూ.17 వేల కోట్లు కేటాయించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఏడాది ఎంతమందికి ఇచ్చిందో చెప్పాలని నిలదీశారు. కనీసం రూ.300 కోట్లు ఖర్చు చేయలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు... ఇది ఏమయింది? అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలతో దళిత, గిరిజన కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకుంటున్నాయన్నారు. పాలకులు ప్రజల బాగోగుల గురించి ఆలోచించాలని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం బలహీనమైన వర్గ ప్రజలు ఏమైనా పర్వాలేదని భావిస్తోందన్నారు. దళిత ముఖ్యమంత్రి అని నమ్మబలికి కేసీఆర్ మోసం చేశారన్నారు. రాజ్యాధికారం కోసం కేసీఆర్ ఎన్ని లక్షలమంది జీవితాలతో ఆడుకుంటారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ కోసం కన్న కలలు బీఆర్ఎస్ పాలనలో నెరవేరలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ కలలు నెరవేరుస్తుందన్నారు.



## వేశ్యకు కూడా ఓ నీతి ఉంటుంది..: సీపీఐ నారాయణ



తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ సమీకరణాలు ఎప్పటికప్పుడు మారిపోతూనే ఉన్నాయి. ఏ నాయకుడు ఎప్పుడు ఏ పార్టీలో చేరిపోతున్నాడు.. ఏ పార్టీ ఎవరితో ఎప్పుడు పొత్తు పెట్టుకుంటోంది, ఎప్పుడు కటీఫ్ చెప్తోంది.. అన్న విషయాలు తెలియటం చెప్పటం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో చెప్పటం చాలా కష్టంగా మారింది. అయితే.. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులకు అచ్చంగా సరిపోయే డైలాగులతో ఘాటు ట్వీట్లు చేస్తూ.. సంచలనం చర్చకు తెరలేపుతున్నారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ. నిన్ననేమో.. నిచ్చితార్థం అయ్యాక ఇంకో అందమైన అమ్మాయి గానీ.. అబ్బాయి గానీ దొరికితే లాగేస్కుని పోవడం మనుషుల జీవితాల్లో అక్కడక్కడా జరగుతున్న సందర్భాలు ఉంటుండొచ్చు కానీ.. మరి వ్యవస్థను కాపాడే తాజా రాజకీయాలలో కుడా అదే పరిస్థితి ఉంటే ఎలా?.. అంటూ సంచలన ట్వీట్ చేశారు. కాగా.. ఇప్పుడు మరోసారి.. వేశ్యకు కూడా ఒక నీతి ఉంటుంది స్వామి.. అని కన్యాశుల్కంలో మధురవాణి చెబుతుందని.. మరి తాజా రాజకీయాలలో..??? అంటూ ఘాటు ట్వీటే వేశారు నారాయణ.అయితే.. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కామ్రేడ్లతో దోస్తీ కట్టేందుకు ఆసక్తి చూపించింది. ఈ మేరకు పలుమార్లు భేటీ కూడా అయ్యారు. అంతా ఓకే కానీ.. టికెట్ల విషయంలో మాత్రం కామ్రేడ్లకు, కాంగ్రెస్ నేతలకు మధ్య పొసగ టం లేదు. దీంతో.. ఇప్పటికే ఈ దోస్తీ నుంచి సీపీఎం నేతలు తప్పుకుని ఒంటరిగానే బరిలోకి దిగుతున్నట్టు ప్రకటించటమే కాదు.. 17 మంది అభ్యర్థులతో తొలి జాబితా కూడా విడుదల చేశారు. అయితే.. సీపీఐ స్టాండ్ కూడా అదేనని వార్తలు వస్తున్నా.. అధికారికంగా ఇంకా ప్రకటించకపోవటం గమనార్హం. ముందుగా తాము డిమాండ్ చేసిన స్థానాల నుంచి టికెట్లు ఇచ్చేందుకు ఓకే చెప్పిన హస్తం పార్టీ.. ఆ తర్వాత ససేమిరా అంటోంది.తెలంగాణ వీణ,శామీర్‌పేట: తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని పోతాయిపల్లి లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు హాజరై తూముకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్రారెంటీలను ప్రజలకి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశాయని ప్రజల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని మీరందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తూముకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ధ్యక్షుడు బి. జైపాల్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, పోతాయిపల్లి 15 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల బల్వంత్ రెడ్డి, కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులు,మరియు మాజీ ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కమిటీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబం ధ సంఘాల అధ్యక్షులు,వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లండన్ లో సందీప్ రెడ్డి
# వినూత్న ప్రచారం




తెలంగాణ వీణ , అంతర్జాతీయం : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతుండడంతో లండన్ లోని తెలంగాణ పౌరులంతా బిఆర్ఎస్ పార్టీకు పూర్తిగా మద్దతు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో నాచారం డివిజన్ కి చెందిన సందీప్ రెడ్డి, లండన్ బ్రిడ్జ్ దగ్గర ప్లకార్డ్ పట్టుకొని అటుగా వచ్చేవారందరికీ బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వినూత్నంగా ప్రచారం చేశారు.

## సింగరేణి యాజమాన్యం కి వినతిపత్రం అందచేసిన సింగరేణి
# సివిల్ కాంట్రాక్టర్స్



తెలంగాణ వీణ , మాంచెరియల్ : సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొంకుల మొండయ్య, వైస్ ప్రెసిడెంట్ T రాజలింగు, జనరల్ సెక్రటరీ A రామ్ రెడ్డి మరియు అసోసియేషన్ సభ్యులు అందరు...సింగరేణి భవన్ లో సింగరేణి సివిల్ ఏ జిమ్ గారికి సింగరేణి సంస్థ కొత్తగా ప్రవేశ పెట్టిన సివిల్ కాంట్రాక్టు మాన్యువల్ 2023 సవరణ గురుంచి వినతి పత్రము అందచేశారు

# మై లార్డ్' అని అనడం ఆపండి

తెలంగాణ వీణ , జాతీయం : కోర్టులో విచారణ సందర్భంగా న్యాయవాదులు పదే పదే న్యాయమూర్తులను 'మై లార్డ్', 'యువర్ లార్డ్‌షిప్స్' అని సంబోధించడంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అసంతృప్తి చెందారు. ఆ సీనియర్ న్యాయవాది అలా అనడం ఆపితే తన జీతంలో సగం ఇస్తానని అన్నారు. బుధవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఏఎస్ బొపన్న, పీఎస్ నరసింహతో కూడిన ధర్మాసనం ఒక పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ సందర్భంగా వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది పలుమార్లు 'మై లార్డ్', 'యువర్ లార్డ్‌షిప్స్' అని న్యాయమూర్తులను సంబోధించారు.కాగా, బ్రిటీష్ బానిస వలస పాలన నాటి ఈ పదాలు వాడకంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి పీఎస్ నరసింహ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'మై లార్డ్స్' అని ఎన్నిసార్లు చెబుతావు. ఇలా చెప్పడం మానేస్తే నా జీతంలో సగం ఇస్తా' అని ఆ సీనియర్ న్యాయవాదితో అన్నారు. ''మై లార్డ్స్' కు బదులుగా 'సర్' అని ఎందుకు అనకూడదు' అని ప్రశ్నించారు. 'మై లార్డ్స్' అని ఆ సీనియర్ లాయర్ ఎన్నిసార్లు అంటారో తాను లెక్కపెడతానని ఆయన వ్యాఖ్యానించారు.మరోవైపు ఏ న్యాయవాది కూడా న్యాయమూర్తులను 'మై లార్డ్', 'యువర్ లార్డ్‌షిప్' అని సంబోధించ కూడదన్న తీర్మానాన్ని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 2006లో ఆమోదించింది. అయినప్పటికీ న్యాయవాదులు దానిని పాటించడం లేదు.





## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీ గెలిపించాలంటూ
# కాప్రాలో జోరుగా ప్రచారం

తెలంగాణ వీణ, కాప్రా:ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి గెలిపించాలని కోరుతూ కాప్రా సినియర్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కాప్రా డివిజన్ పరిధి లోని నేతాజీ నగర్ పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోటకూర శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేస్తారని, అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకుడు నగేష్, ప్రశాంత్, సుమన్ రాజు జీవన్,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వన్‌ప్లస్ దివాళీ ఆఫర్లు !!

తెలంగాణ వీణ , టెక్నాలజీ : పండగ సీజన్ ఆఫర్లతో క్రేజీ డీల్స్ అందిస్తూ వన్‌ప్లస్ (OnePlus Diwali Sale) కస్టమర్లను ఆకట్టుకుంటోంది. దివాళీ ఫెస్టివ్ సీజన్ ఆఫర్లలో భాగంగా వన్‌ప్లస్ నార్డ్ 3, నార్డ్ సీఈ 3 ప్రత్యేక ధరలకు అందుబాటులో ఉన్నాయి. ఫోన్లు, ట్యాబ్లెట్స్, టీవీలు సహా తన ప్రోడక్ట్స్ అన్నింటిపై వన్‌ప్లస్ బ్రాండ్ ప్రత్యేక డిస్కౌంట్స్ ప్రకటించింది. నవంబర్ 2న వన్‌ప్లస్ దివాళీ సేల్ లైవ్‌లోకి రాగా నవంబర్ 19 వరకూ కొనసాగనుంది. న్యూ వన్‌ప్లస్ ప్రోడక్ట్‌ను సొంతం చేసుకోవాలనుకునే వారికి ఇది మెరుగైన అవకాశమని టెక్ నిపుణులు చెబుతున్నారు. వన్‌ప్లస్ నార్డ్ 3 5జీ, వన్‌ప్లస్ నార్డ్ సీఈ 3 వంటి హాట్ డివైజ్‌లపై ఊరించే డిస్కౌంట్‌ను వన్‌ప్లస్ ఆఫర్ చేస్తోంది. ఆకర్షణీయ ధరలో ఈ రెండు ఫోన్లు అద్భుత ఫీచర్లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయి. వన్‌ప్లస్ ఫెస్టివ్ ఆఫర్‌లోభాగంగా వన్‌ప్లస్ నార్డ్ 3 5జీపై రూ. 3000 ఇన్‌స్టంట్ బ్యాంక్ డిస్కౌంట్ లభిస్తోంది. రూ. 3000 స్పెషల్ ప్రైస్ కూపన్ డిస్కౌంట్‌ను కూడా కస్టమర్లకు ఆఫర్ చేస్తున్నారు. దీనికి తోడు ఆరు నెలల వరకూ నో కాస్ట్ ఈఎంఐతో ఫోన్‌ను సొంతం చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఇక వన్‌ప్లస్ నార్డ్ సీఈ 3ని రూ. 2000 ఇన్‌స్టంట్ బ్యాంక్ డిస్కౌంట్‌తో కొనుగోలు చేయవచ్చు. రూ. 2500 స్పెషనల్ ప్రైస్ కూపన్ డిస్కౌంట్ కూడా అందుబాటులో ఉంది. ఇక వన్‌ప్లస్ నార్డ్ సీఈ 3 లైట్, వన్‌ప్లస్ నార్డ్ సీఈ 2 లైట్‌పై రూ. 1500 బ్యాంక్ డిస్కౌంట్ లభిస్తుండగా వన్‌ప్లస్ 11 ఆర్ 5జీ, వన్‌ప్లస్ 11ఆర్ 5జీ సోలార్ రెడ్ స్పెషనల్ ఎడిషన్ ఫోన్లపై కూడా ఆకర్షణీయ ఆఫర్లు లభిస్తున్నాయి.



# క్రేజీ ఫీచర్‌పై ఇన్‌స్టాగ్రాం కసరత్తు

తెలంగాణ వీణ , టెక్నాలజీ : ఇన్‌స్టాగ్రాం తన యూజర్లకు క్రేజీ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువస్తుందనే ప్రచారం ఊపందుకుంది. యూజర్లు తమ సొంత ఏఐ చాట్‌బాట్స్‌ను క్రియేట్ చేసుకునే వెసులుబాటు కల్పించేందుకు సోషల్ మీడియా దిగ్గజం సంసిద్ధమైంది. ఈ ఏఐ చాట్‌బాట్స్ పర్సనలైజ్డ్‌గా పనిచేస్తాయి. ఇన్‌స్టాగ్రాం మాతృసంస్థ మెటా ఇప్పటికే తన ఏఐ అసిస్టెంట్‌ను లాంఛ్ చేసిన విషయం తెలిసిందే. అసలు మీకు అన్ని వేళల్లో పర్సనల్ అసిస్టెంట్ అందుబాటులో ఉంటే ఎలా ఉంటుందో ఆలోచించండి..ఆ ఊహలను నిజం చేస్తూ ఇన్‌స్టాగ్రాం తన యూజర్లకు పర్సనలైజ్డ్ ఏఐ చాట్‌బాట్‌ను క్రియేట్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తోంది. ఈ వినూత్న ఫీచర్ అందుబాటులోకి వస్తే సోషల్ మీడియాను ప్రస్తుతం మనం వాడుతున్న తీరు పూర్తిగా మారిపోతుంది. యూజర్లు సొంతంగా పర్సనలైజ్డ్ ఏఐ చాట్‌బాట్స్‌ను క్రియేట్ చేసుకునేలా ఇన్‌స్టాగ్రాం ఓ అద్భుత ఫీచర్‌పై కసరత్తు సాగిస్తోంది. టెక్‌క్రంచ్ కథనం ప్రకారం ఇన్‌స్టాగ్రాం ప్రవేశపెట్టనున్న ఈ ఫీచర్ చాట్‌బాట్‌ల జెండర్, వయసు, జాతి, వ్యక్తిత్వం, ఆసక్తులను వ్యక్తిగతీకరించడానికి వినియోగదారులకు వెసులుబాటు కల్పిస్తుంది. చాట్‌బాట్‌లను సహచరులుగా కూడా ఉపయోగించవచ్చు. ఈ చాట్‌బాట్ యూజర్లకు సాయం అందించడం, మార్గదర్శకత్వం చేయడంతో పాటు చివరికి ఇవి యూజర్లకు వినూత్న ఐడియాలనూ అందించేందుకు ఉపకరిస్తాయి. చాట్‌బాట్‌ను క్రియేట్ చేసిన అనంతరం యూజర్లు దానికి పేరు పెట్టడంతో పాటు చాట్ విండో ద్వారా దానితో చాట్ చేయవచ్చు. ఉదాహరణకు ఓ యూజర్ ఫ్యాషన్ నిపుణులైన చాట్‌బాట్‌ను క్రియేట్ చేస్తే ఆపై యూజర్ రాబోయే ఈవెంట్‌లో తాను ఏం ధరించాలనే ఐడియాను చాట్‌బాట్ నుంచి సలహా కోరవచ్చు. లైఫ్ కోచ్ చాట్‌చాట్‌ను క్రియేట్ చేస్తే లక్ష్యాలను నిర్ధేశించుకోవడం, సవాళ్లను అధిగమించడం గురించి దాని నుంచి యూజర్ సలహాలు కోరవచ్చు. మొత్తానికి పర్సనలైజ్డ్ ఏఐ చాట్‌బాట్స్ ఫీచర్‌ను ఇన్‌స్టాగ్రాం అందుబాటులోకి తీసుకువస్తే సోషల్ మీడియాలో అది పెను సంచలనానికి కేంద్ర బిందువు కానుంది.



## కాంగ్రెస్ పార్టీలో
# భారీ చేరికలు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభలో నెన్నేల మండల యువ నాయకుడు హరీష్ గౌడ్ అధ్వర్యంలో భారీ సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి గడ్డం వినోద్ మాట్లాడుతూ నేను మంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో పనులు చేసాము.... 4500 కుటుంబాలకు పెన్షన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ... ,ఇల్లు లేనివారికి ప్రతీ ఒక్కరికీ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.... ఇలాంటివి ఎన్నెన్నో ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.... ఇప్పుడు నేను ఆస్తుల కోసం రాలేదు...., భూములను కబ్జా చేయడానికి రాలేదు...,దుర్గం చిన్నయ్య నన్ను నాన్ లోకల్ అన్నడే మరి లోకల్ లో ఉండి పది సంవత్సరాలు నువ్వు ఏం చేసావ్... ఏం అభివృద్ధి చేసావ్ అని ప్రశ్నించి ఇప్పుడు నేను ప్రజలకు సేవ చేయడానికి నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి నేను ఎలా అభివృద్ధి చేసి చూపిస్తా అని ప్రజల సాక్షిగా ప్రమాణం చేసిన గడ్డం వినోద్.ఈ కార్యక్రమంలో కారుకూరి రాంచెందర్, హరీష్ గౌడ్, నర్సింగరావు, సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా తెలుస్తాం..
సినిమా / క్రీడలు
శనివారం 4, 11, 2023



# జేడీ కి జాతీయ ఉత్తమ నటుడు అవార్డు

తెలంగాణ వీణ , సినిమా : విలక్షణమైన పాత్రలను పోషిస్తూ సినీ నటుడు జేడీ చక్రవర్తి ప్రత్యేక గుర్తింపును పొందారు. కొంత కాలం పాటు సినిమాలకు దూరంగా ఉన్న ఆయన ఇప్పుడు మళ్లీ బిజీ అయ్యారు. సినిమాలతో పాటు వెబ్ సిరీసుల్లో కూడా నటిస్తున్నారు. తాజాగా ఆయన నటించిన 'దయా' వెబ్ సిరీస్ విజయం సాధించింది. ఈ చిత్రంలో ఆయన నటన అందరినీ ఆకట్టుకుంది. వెబ్ సిరీస్ లోని నటనకు గాను ఆయనకు జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడి అవార్డు వచ్చింది. ఓటీటీ ప్లే అనే సంస్థ ఈ అవార్డును అందించింది. దేశ వ్యాప్తంగా ఓటీటీ కంటెంట్ లో ఈ అవార్డులను ఇచ్చింది. దయా వెబ్ సిరీస్ కు రెండు అవార్డులు దక్కాయి. ఉత్తమ నటుడిగా జేడీ చక్రవర్తి, ఉత్తమ దర్శకుడిగా పవన్ సాధినేని అవార్డులకు ఎంపికయ్యారు. ఈ అవార్డులను వారు అందుకున్నారు.



# మరోసారి తన పెద్ద మనసు చాటుకున్న విజయ్ దేవరకొండ

తెలంగాణ వీణ , సినిమా: ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ కష్టాల్లో ఉన్న వారికి సాయంగా ఉంటారనే విషయం తెలిసిందే. తాజాగా ఆయన మరోసారి తన పెద్ద మనసును చాటుకున్నారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళికి చెందిన ఒక పాప ఇటీవల జరిగిన ఒక ప్రమాదంలో కాలు పోగొట్టుకుంది. తన అభిమాన సంఘాల ద్వారా విషయం తెలుసుకున్న విజయ్ దేవరకొండ... ఆ చిన్నారికి లక్ష రూపాయల చెక్ పంపించారు. ఈ చెక్ ను ఆ పాపకు టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు అందించారు. ఈ సంద ర్భంగా విజయ్ ను ప్రశంసించారు. దైవం మనుష్య రూపేనా అనే వాక్యానికి అర్థంగా నిలుస్తూ విజయ్ దేవరకొండ చేసిన సాయం ఆయన సహృదయానికి నిదర్శనమని చెప్పారు.



# అమిత్ షాతో భేటీ కానున్న జూనియర్ ఎన్టీఆర్?

తెలంగాణ వీణ , సినిమా : కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ మరోసారి భేటీ కాబోతున్నారనే వార్త వైరల్ అవుతోంది. గత ఏడాది మునుగోడు ఎన్నికల సందర్భంగా వీరిద్దరి భేటీ కొనసాగిన సంగతి తెలిసిందే. శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలో ఉన్న నొవాటెల్ హొటల్ లో దాదాపు అరగంట సేపు వీరు భేటీ అయ్యారు. ఇప్పుడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వీరిద్దరూ మరోసారి కలవబోతున్నారనే వార్తలు ఆసక్తిని రేపుతున్నాయి. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఇంతవరకు జూనియర్ ఎన్టీఆర్ ఒక్కసారి కూడా స్పందించని విషయం తెలిసిందే.

## 'భారతీయుడు' ఈజ్ బ్యాక్..

# ఇండియన్-2 ఇంట్రో వచ్చేసింది.!

తెలంగాణ వీణ , సినిమా : తమిళ ఇండస్ట్రీ నుంచి వస్తున్న భారీ బడ్జెట్ చిత్రాల్లో ఇండియన్-2 (Indian-2 ) ఒకటి. ఇరవై ఏడేళ్ల క్రితం వచ్చిన ఈ సినిమా తొలి భాగం బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టించింది. అప్పట్లోనే ఈ సినిమా రూ.50 కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసింది. ఇక శంకర్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమాలో కమల్ నటన అప్పట్లో ఓ సంచలనం. కాగా ఇన్నేళ్ల తర్వాత ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కుతుంది. అయితే అనుకోని కారణాలతో ఈ సినిమా వాయిదా పడుతూ వస్తుంది. అయితే కొన్నాళ్ళుగా ఎలాంటి అప్‌డేట్ లేకుండా వున్న 'ఇండియన్ 2' ప్రాజెక్ట్ ఇప్పుడు మరో అడుగుముందుకు వేసిం తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. మేకర్స్ తాజా ఈ చిత్రానికి సంబంధించి ఇండియన్-2 ఇంట్రో రిలీజ్ విడుదల చేశా ఇక ఈ ఇంట్రోను తెలుగులో ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి విడు చేశాడు. "ఏ తప్పు జరిగిన నేను తప్పకుండ వస్తాను భారతీయుడికి లేదు అంటూ భారతీయుడు సినిమాలో చెప్పిన డైలాగ్‌తో ఈ ఇంట్రో మొ ంతుంది. అనంతరం. సార్ ఆరున్నర లక్షలు మాత్రమే ఉన్నాయి. ఎనిమిది లక్షలు ఇస్తేనే పోస్టింగ్ అంటూ అధికారి చెప్పడంతో భారతీయ 2 కూడా లంచంపై ఉండనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ ఇంట్రోలో కమ హాసన్‌తో పాటు, సిద్దార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవాని, బ్రహ్మానం తదితరులు కనిపించి అలరించారు.






# రేణుదేశాయ్ ఖాళీ టైంలో ఏం చేస్తుందో తెలుసా?

తెలంగాణ వీణ , సినిమా : రేణుదేశాయ్ ఒకట్రెండు సినిమాలు తప్ప ఏమీ చేయలేదు. తరువాత పవన్ కళ్యాణ్‌తో పెళ్లి, పిల్లలు, విడాకులు అంతే. ఇక ఆమె లోకమంతా పిల్లలే. మరి రేణుదేశాయ్ లైఫ్ గడవడానికి ఇన్నాళ్లూ ఏమి చేశారు. సినిమాలు చేయట్లేదు. ఇప్పుడు పిల్లలు పెద్దయ్యారు. వాళ్ల లైఫ్‌ను వాళ్లు లీడ్ చేసే ఏజ్‌లో ఉన్నారు. మరి రేణుదేశాయ్ ఖాళీటైంలో ఏంచేస్తారు?.. ఫ్రీటైంలో రేణుదేశాయ్ రియల్ఎస్టేట్ వ్యాపారం చేస్తారట. ఇది చాలామందికి తెలియదు. రీసెంట్‌గా ఓ యూట్యూబ్ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. వాళ్ల నాయనమ్మ, నాన్న కూడా ఇదే వ్యాపారం చేస్తారట. కట్టిన విల్లాలు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లు కొనడం మంచి రేటు వచ్చినపుడు అమ్మడం.. ఇదే చేస్తుందట. హైదరాబాద్, పూణెల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తానని రేణు చెప్పారు. ఇక పోతే.. 20 ఏళ్ల తరువాత రేణుదేశాయ్ మళ్లీ కెమెరా ముందుకు వచ్చారు. రవితేజ టైగర్ నాగేశ్వరరావు మూవీలో ఓ ఫ్రీడమ్ ఫైటర్ రోల్ చేశారట. ఆమెకు డైరెక్షన్ అంటే ఇష్టమట. అందుకే సినిమా నిర్మాణం, దర్శకత్వంలో రాణించేందుకు హైదరాబాద్ కూడా షిఫ్ట్ అయ్యాను అని పవన్ కళ్యాణ్ మాజీ భార్య చెబుతున్నారు.




# శ్రీవారిని దర్శించుకున్న రిషబ్ పంత్, అక్షర్ పటేల్

టీమిండియా క్రికెటర్లు రిషబ్ పంత్, అక్షర్ పటేల్ తిరుమల విచ్చేశారు. వారు ఈ ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు వారిద్దరికీ వీఐపీ బ్రేక్ సమయంలో దర్శన అవకాశం కల్పించారు. రిషబ్ పంత్, అక్షర్ పటేల్ ను సంప్రదాయబద్ధంగా ఆహ్వానించిన టీటీడీ అధికారులు, ఆ మేరకు దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం క్రికెటర్లకు రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనం అందించారు. టీటీడీ వర్గాలు పంత్, అక్షర్ పటేల్ లకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశాయి.

కాగా, పంత్, అక్షర్ పటేల్ రాకతో శ్రీవారి ఆలయం ఎదుట కోలాహలం నెలకొంది. వారితో ఫొటోలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం ప్రదర్శించారు. రిషబ్ పంత్ గతేడాది ఓ కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. అక్షర్ పటేల్ ఇటీవల ఆసియా కప్ సందర్భంగా గాయపడ్డాడు.






ఐసీసీ వన్డే వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఒకట్రెండు విజయాలు సాధిస్తే గొప్ప అనే అభిప్రాయాలు వినిపించాయి. సీన్ కట్ చేస్తే... వరల్డ్ కప్ లో ఇప్పటి దాకా 7 మ్యాచ్ లు ఆడిన ఆఫ్ఘనిస్థాన్ 4 విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో ఐదో స్థానానికి ఎగబాకింది. సంచలన విజయాలతో టోర్నీలో అందరినీ ఆకట్టుకుంటున్న ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఇవాళ నెదర్లాండ్స్ ను కూడా మట్టికరిపించింది. లక్నోలో ఏకపక్షంగా సాగిన మ్యాచ్ లో ఆఫ్ఘన్ జట్టు 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన నెదర్లాండ్స్ ను 179 పరుగులకే కుప్పకూల్చిన ఆఫ్ఘనిస్థాన్... 180 పరుగుల లక్ష్యాన్ని కేవలం 31.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ హష్మతుల్లా షాహిది జట్టును ముందుండి నడిపించాడు. షాహిదీ 56 పరుగులతో అజేయంగా నిలిచాడు. రహ్మత్ షా 52 పరుగులు చేయగా, అజ్మతుల్లా ఒమర్జాయ్ 31 (నాటౌట్) సత్తా చాటాడు. అంతకుముందు, ఓపెనర్లు రహ్మనుల్లా గుర్బాజ్ 10, ఇబ్రహీం జాద్రాన్ 20 పరుగులు చేశారు. నెదర్లాండ్స్ బౌలర్లలో లోగాన్ వాన్ బీక్ 1, వాన్ డెర్ మెర్వ్ 1, సకీబ్ జుల్ఫికర్ 1 వికెట్ తీశారు. ఈ గెలుపుతో ఆఫ్ఘనిస్థాన్ సెమీస్ అవకాశాలు మరింత మెరుగయ్యాయి. ఆ జట్టు ఇంకా రెండు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఆఫ్ఘన్ జట్టు తన తదుపరి మ్యాచ్ ను నవంబరు 7న ఆస్ట్రేలియాతో ఆడనుంది. ఆ తర్వాత నవంబరు 10న దక్షిణాఫ్రికాతో ఆడనుంది. ఆసీస్, దక్షిణాఫ్రికా జట్లు బలమైనవి కావడంతో, ఆఫ్ఘన్ల పోరాటపటిమకు సిసలైన సవాలు ఎదురుకానుంది. ఇతర జట్ల మ్యాచ్ ల ఫలితాలు కూడా కలిసొస్తే, ఆఫ్ఘన్ కు సెమీస్ బెర్తు దక్కినా ఆశ్చర్యపోనక్కర్లేదు. వరల్డ్ కప్ లో ఇప్పటివరకు ఆఫ్ఘనిస్థాన్ ప్రస్థానాన్ని చూస్తే... తొలుత బంగ్లాదేశ్, టీమిండియా జట్ల చేతిలో ఓటమిపాలైంది. ఆ తర్వాత ఇంగ్లండ్ పై గెలిచి న్యూజిలాండ్ చేతిలో ఓడింది. అనంతరం పాకిస్థాన్, శ్రీలంక జట్లపై సంచలన విజయాలు నమోదు చేసిన ఆఫ్ఘనిస్థాన్ తాజాగా నెదర్లాండ్స్ పై విజయంతో టోర్నీలో నాలుగో గెలుపును సాధించింది.



# భార్యపై కోపాన్ని బంతిపై చూపిస్తున్నావా షమీ?

తెలంగాణ వీణ , క్రీడలు : టచ్ చేస్తే క్యాచ్.. మిస్ అయితే వికెట్.. కర్మగాలి రెచ్చగొడితే ఆ బ్యాటర్‌కు సాగరసంగమమే అన్నట్టుగా సాగుతోంది వరల్డ్ కప్‌లో టీమిండియా వెటరన్ పేసర్ మహ్మద్ షమీ బౌలింగ్ విధ్వంసం. వన్డే వరల్డ్ కప్‌లో టీమిండియా ఆడిన గత మూడు మ్యాచ్‌లలో రోహిత్ సేన విజయానికి కీలకంగా వ్యవహరించిన బౌలర్ షమీ అని చెప్పడంలో సందేహమే లేదు. ఈ ప్రపంచకప్‌కు ముందు అసలు జట్టులో ఉంటాడా..? లేదా..? అన్న అనుమానాల నుంచి టోర్నీ ఆడేందుకు అనుమతి దక్కినా తొలి నాలుగు మ్యాచ్‌లలో తుది జట్టులో చోటు దక్కకపోవడంతో ఇక షమీ పని అయిపోయినట్టే అనుకున్నారంతా. కానీ షమీ స్క్రిప్ట్ మరోలా ఉంది.

**సమస్యల సుడిగుండంలో..**

గత రెండుమూడేండ్లుగా షమీ తన కెరీర్‌లోనే అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాడు. వృత్తి పరంగానే గాక వ్యక్తిగత జీవితంలో కూడా షమీ తీవ్ర క్షోభ అనుభవిస్తున్నాడు. తన మాజీ భార్య హసీన్ జహాన్ వేధింపులు, విడాకుల కేసు, తన కూతురును తనకు కాకుండా చేయడంతో ఒకదశలో ఆత్మహత్యకు కూడా పాల్పడేందుకు దారితీసిన సందర్భాలూ ఉన్నాయి. ఇక 2021 టీ20 ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌పై మ్యాచ్‌లో భారత్ పది వికెట్ల తేడాతో ఓడిపోవడంతో ముస్లిం కావడం వల్లే పాకిస్తాన్‌కు అనుకూలంగా బౌలింగ్ చేశాడని షమీ బౌలింగ్‌పై సోషల్ మీడియాలో ట్రోలింగ్ వచ్చింది. ఇలాంటివి ఒక్కటి కాదు, సమస్యల సుడిగండంలో చిక్కుకున్న షమీ ఈ నాలుగేండ్లు దినదినగండంగా గడిపాడు. దీనికి తోడు పేలవ ఫామ్‌తో ఇక రిటైరైవ్వడమే బెటర్ అన్న వాదనలు, జట్టులో చోటు కోల్పోయే దాకా వచ్చింది షమీ పరిస్థితి. గతేడాది టీ20 వరల్డ్ కప్ ముగిశాక పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టీమిండియా దాదాపుగా షమీని పక్కనబెట్టింది.

# ఐపీఎల్ పై కన్నేసిన సౌదీ అరేబియా

తెలంగాణ వీణ , క్రీడలు : కాసుల వర్షం కురిపించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) పై సౌదీ అరేబియా ఆసక్తి చూపుతోంది. ప్రతి ఏడాది భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)కి వేల కోట్ల రూపాయల ఆదాయం అందిస్తున్న ఐపీఎల్ లో పెట్టుబడులు పెట్టాలని సౌదీ అరేబియా భావిస్తోంది. ఐపీఎల్ ను 30 బిలియన్ డాలర్ల విలువైన హోల్డింగ్ కంపెనీగా మార్చే అంశంపై సౌదీ అరేబియా పాలకుడు మహ్మద్ బిన్ సల్మాన్ సలహాదారులు భారత కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపినట్టు బ్లూంబెర్గ్ మీడియా రిపోర్ట్ వెల్లడించింది. సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ సెప్టెంబరులో భారత్ లో పర్యటించారు. ఈ సందర్భంగానే చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. ఐపీఎల్ లో 5 బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెడతామని, ఐపీఎల్ ను ఇతర దేశాలకు కూడా విస్తరించేందుకు సహకారం అందిస్తామని సౌదీ యువరాజు బృందం ప్రతిపాదించింది. దీనిపై రాయిటర్స్ మీడియా సంస్థ వివరణ కోరగా, బీసీసీఐ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. 2008లో ప్రారంభమైన ఐపీఎల్ అంతకంతకు ఎదుగుతోంది. 2023-28 కాలానికి టెలివిజన్ ప్రసార హక్కుల రూపేణా బీసీసీఐకి రూ.23,575 కోట్లు లభించనుండడం ఐపీఎల్ సత్తాకు నిదర్శనం. అదే సమయంలో డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల అమ్మకం ద్వారా బీసీసీఐకి రూ.20,500 కోట్ల రాబడి దక్కనుంది. ఈసారి ఆటగాళ్ల వేలాన్ని దుబాయ్ లో డిసెంబరు 19న నిర్వహిస్తున్నారు. ఐపీఎల్ ఆటగాళ్ల వేలాన్ని భారత్ వెలుపల నిర్వహించడం ఇదే ప్రథమం. ఐపీఎల్ జట్లు ఇప్పటికే విదేశీ క్రికెట్ లీగ్ ల్లోనూ ఫ్రాంచైజీలు తీసుకోవడం తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్, ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలు దక్షిణాఫ్రికా, యూఏఈ క్రికెట్ లీగ్ ల్లోనూ జట్లను సొంతం చేసుకున్నాయి.